క్లుప్తంగా

నూతన బోరు ప్రారంభం



నీటి బోరును ప్రారంభిస్తున్న ఎంపీపీ సావిత్రి

జమ్మలమడుగు రూరల్ : (మైలవరం) : మండలంలోని ఎ.కంబాలదిన్నె గ్రామంలో రూ.2.50 లక్షల ఎంపీపీ నిధులతో ఏర్పాటు చేసిన నూతన బోరును బుధవారం ఎంపీపీ చేరెడ్డి సావిత్రి ప్రారంభించి మాట్లాడారు. ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ మూలే సుధీర్‌రెడ్డిల సహకారంతో మండలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆమె తెలిపారు. గ్రామంలో ఉన్న నీటి సమస్య తీరిందన్నారు. అలాగే కొన్ని గ్రామాలకు రోడ్లు వేయవలసి ఉందని త్వరలోనే వేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వై.రామచంద్రారెడ్డి, ఎఈ వెంకటసుధీర్, వైఎస్సార్‌సీపీ నాయకులు చేరెడ్డి చెన్నకేశవరెడ్డి, నాగేశ్వరరెడ్డి, లక్ష్మీరెడ్డి, శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులు వెంటనే డబ్బు చెల్లించండి



మాట్లాడుతున్న మెప్మా అధికారి గంగులయ్య

పులివెందుల రూరల్ : జగనన్న కాలనీలోని ఇళ్ల నిర్మాణాలకు అర్హులైన లబ్ధిదారులు రూ.35వేలు వెంటనే చెల్లించాలని మెప్మా అధికారి గంగులయ్య తెలిపారు. బుధవారం మెప్మా కార్యాలయంలో పొదుపు సంఘాల మహిళలతో ఆయన సమావేశం నిర్వహించి మాట్లాడారు. తప్పనిసరిగా పొదుపు సంఘాల మహిళలు కాలనీ నిర్మాణానికి చెల్లించే డబ్బులను అర్హులైన లబ్ధిదారులకు అవగాహన కల్పించి డబ్బులు కట్టించే విధంగా చూడాలన్నారు. అన్ని మౌలిక సదుపాయాలతో జగనన్న కాలనీని ప్రభుత్వం నిర్మిస్తోందన్నారు. కార్యక్రమంలో మెప్మా అధికారులు పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన



ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పిస్తున్న కళాజాత బృందం

వల్లూరు : మండలంలోని కుమారునిపల్లెలో ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు, నాబార్డ్ వారి సౌజన్యంతో బుధవారం ఆర్థిక అక్షరాస్యతపై అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా ఎంవీ రూరల్ ఫోక్ ఆర్ట్స్ కళాజాత బృందం సభ్యులు ప్రజలకు అవగాహన కల్పించారు. బ్యాంకులో ప్రజలకు అందుబాటులో వున్న వివిధ పథకాలను గురించి, రుణాలను గురించి వివరించారు. వల్లూరు ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ ఉదయ్‌కుమార్, కళాజాత బృంద సభ్యులు, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

22 నుంచి శిల్పారామంలో దసరా సంబరాలు

పులివెందుల టౌన్ : మున్సిపాలిటీ పరిధిలోని శిల్పారామంలో దసరా పండుగ సందర్భంగా ఈనెల 22వ తేదీ నుంచి 24వ తేదీ వరకు ప్రతీరోజు సాయంత్రం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు శిల్పారామం పరిపాలన అధికారి సుధాకర తెలిపారు. 22న శ్రీరాజా కళానిలయం చిన్నారులచే జానపద, శాస్త్రీయ నృత్యప్రదర్శనలు, 23న ఎస్‌కె ఫిలిం స్టూడియో మాస్టర్ శర్వన్ శిష్య బృందంచే జానపద నృత్యప్రదర్శన, మా ఊరి సినిమా సక్సెస్ మీట్, 24న యువరాజా డ్యాన్స్ స్కూల్ చిన్నారులచే జానపద నృత్యప్రదర్శనలు ఉంటాయన్నారు. ఇందుకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు.

దివ్యాంగులకు లగేజీ బ్యాగుల వితరణ



దివ్యాంగులకు లగేజీ బ్యాగులను అందజేస్తున్న సినీ నిర్మాత మంజునాథరెడ్డి

పులివెందుల రూరల్ : మా ఊరి సినిమా విజయోత్సవ సందర్భంగా దొండ్లవాగు మంజునాథరెడ్డి (బుల్‌రెడ్డి) బుధవారం స్థానిక వికలాంగుల నెట్‌వర్క్ కార్యాలయంలో దివ్యాంగులకు లగేజీ బ్యాగులను వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా వికలాంగుల నెట్‌వర్క్ రాష్ట్ర అధ్యక్షుడు రఘునాథరెడ్డి మాట్లాడుతూ దివ్యాంగులకు చేయూత అందించాలన్న ఆలోచనతో లగేజీ బ్యాగులను అందించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మా ఊరి సినిమా నటీనటులు పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ ధ్యేయం



చింతకొమ్మదిన్నెలో వైద్యులకు సలహాలు ఇస్తున్న ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి



కొండాపురం : వృద్ధురాలికి మెడికల్ కిట్ అందజేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

చింతకొమ్మదిన్నె : ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. బుధవారం మండలంలోని ఊటుకూరు, భగత్‌సింగ్ నగర్ సచివాలయ పరిధిలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని పరిశీలించి మాట్లాడా రు. మండలంలోని ప్రజలు ఆరోగ్యంగా ఉండేందుకు వైద్యాధికారులు కృషి చేయాలన్నారు. డిప్యూటీ మేయర్ బండి నిత్యానందరెడ్డి, నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ రమణారెడ్డి, మండల కన్వీనర్ గూడ ప్రభాకర్‌రెడ్డి, 16వ డివిజన్ ఇన్‌చార్జి నాగిరెడ్డి ప్రసాద్‌రెడ్డి, 17వ డివిజన్ కార్పొ రేటర్లు గుర్విరెడ్డి చంద్రహాస్‌రెడ్డి, లక్ష్మీదేవి, తదితర లు పాల్గొన్నారు

వీరపునాయునిపల్లెలో..

వీరపునాయునిపల్లె : ఉరుటూరు 1 సచివాలయంలో బుధవారం నిర్వహించిన ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి పరిశీలించి మాట్లాడారు. వచ్చిన వారికి అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ఎంపీడీఓ చంద్రశేఖర్‌రెడ్డికి సూచించారు. 520 మందికి వైద్య పరిక్షలు నిర్వహించి వారికి మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారులు జ్యోతి, మహ్మద్ తాహ, మండల అధ్యక్షుడు రఘునాథ రెడ్డి, సర్పంచు లక్ష్మీదేవి, ఎంపీటీసీ లక్ష్మిరామాంజనమ్మ, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

పులివెందులలో..

పులివెందుల టౌన్ : పట్టణంలోని నగరిగుట్ట, భాకరాపురం అర్బన్ హెల్త్ సెంటర్లలో నిర్వహించిన ఆరోగ్య సురక్ష కార్యక్రమాలను మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డిలు పరిశీలించి మాట్లాడారు. భాకరాపురంలో 253, నగరిగుట్టలో 347 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులను ఇవ్వడం జరిగిందన్నారు. ఇలాంటి కార్యక్రమాలు చేపట్టిన రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతి ఒక్కరు ధన్యవాదాలు తెలుపుతున్నారన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ హాఫీజుల్లా, సివిల్ సప్లై రాష్ట్ర డైరెక్టర్ హాల్ గంగాధర రెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మురళీధర్, వార్డు కౌన్సిలర్లు, వైద్యులు, ఏఎన్‌ఎంలు, ఆశావర్కర్లు, ఐసీడీఎస్ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, వలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

వేములలో..

వేముల : వేల్పుల గ్రామంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి నాగరాజుతో కలిసి వైఎస్సార్‌సీపీ మండల పరిశీలకులు లింగాల రామలింగారెడ్డి సందర్శించి వైద్య సేవలపై ఆరా తీశారు. ఈ శిబిరంలో 590 మంది రోగులకు వైద్యులు వైద్య చికిత్సలు అందించారు. అనంతరం వైఎస్సార్ సంపూర్ణపోషణ స్టాల్స్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మాబ్జాన్, సర్పంచ్ నిర్మల, మాజీ సర్పంచ్ లింగాల పార్వతమ్మ, ఎంఎస్‌ఓ అర్జున్ రావు, ఎంపీడీఓ విజయరాఘవరెడ్డి, తహసీల్దార్ వెంకటసుబ్బయ్య, సీడీపీఓ సునీత, వైద్యులు, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

సింహాద్రిపురంలో..

సింహాద్రిపురం : మండలంలోని లోమడ సచివాలయ పరిధిలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం నిర్వహించారు. కోరగుంటపల్లె వైద్యులు 376 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు పవన్‌చంద్రారెడ్డి, ఎంపీటీసీ రాజబాబు, మండల స్పెషల్ ఆఫీసర్ నాగలింగాచారి, తహసీల్దార్ మహబూబ్‌బాషా, ఎంపీడీఓ కృష్ణమూర్తి పాల్గొన్నారు.

ఎర్రగుంట్లలో..

ఎర్రగుంట్ల : మండలంలోని ఇల్లూరు గ్రామ సచివాలయంలో బుధవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సుధీర్‌రెడ్డి పాల్గొని పరిశీలించి మాట్లాడారు. అనంతరం వైద్యుల ఆధ్వర్యంలో వివిధ వైద్య పరీక్షలను నిర్వహించి మందులను ఉచితంగా అందించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దస్తగిరిరెడ్డి, ఉపసర్పంచ్ బాదుల్లారెడ్డి, తాహసీల్దార్ ఎ.నాగేశ్వరరావు, ఎంపీడీఓ ఎస్.రంతుల్లయ్య, వైద్యులు నాగర్జున, పద్మావతి, రాంసాగర్ రెడ్డి, సుధ, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కొండాపురంలో..

కొండాపురం : రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపుతో గ్రామాల్లో అనారోగ్యంతో ఉన్న ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్యసేవలు అందుతున్నాయని ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి తెలిపారు. బుధవారం లావ్లప్రొద్దుటూరు గ్రామ సచివాలయంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో ప్రతి ఇంటిని జల్లెడపట్టి మెరుగైన వైద్యం అందించేలా వైద్యఆధికారులు పనిచేయాలన్నారు. రక్తహీనత, పౌష్టికాహార లోపం ఉన్న వారిని ప్రత్యేకంగా గుర్తించి వైద్యం అందించాలన్నారు. వైఎస్సార్‌సీపీ మండల నాయకుడు చింతా రాజనరసింహారెడ్డి, మండల అధ్యక్షుడు జగదీశ్వర్‌రెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ హరినారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వేంపల్లెలో..

వేంపల్లె : 8వ సచివాలయంలో ఎంపీడీఓ మల్లికార్జున రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎంపీపీ లక్ష్మిగాయత్రి పరిశీలించి మాట్లాడారు. అలాగే ఐసీడీఎస్ సూపర్‌వైజర్ స్వర్ణలత మాట్లాడుతూ బాల్యవివాహాలు చేస్తే వచ్చే అనర్థాలు, సమస్యల గురించి అవగాహన కల్పించారు. ఎంపీటీసీ రహంతుల్లాఖాన్, కోఆప్షన్ మెంబర్ హసానయ్య, సచివాలయ సెక్రటరీ మల్లేష్ నాయక్, మహిళా పోలీస్ మాధవిలత, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

వీఆర్‌కు సీకేదిన్నె ఎస్ఐ

చింతకొమ్మదిన్నె : చింతకొమ్మదిన్నె ఎస్ఐ భూమా అరుణ్‌రెడ్డితోపాటు ఎస్ఐ డ్రైవర్‌గా పనిచేస్తున్న హోంగార్డు బాబును వీఆర్‌కు బదిలీ చేస్తూ బుధవారం జిల్లా ఎస్పీ సిద్దార్థ కౌశల్ ఆదేశాలను జారీ చేశారు. ఈ మేరకు మండలంలో అక్రమాలకు పాల్పడే సిబ్బందిపై నిఘా ఉంటుందని ఆయన హెచ్చరించారు.

గొడౌన్ నిర్మాణపనులకు భూమి పూజ



గోడౌన్ భూమిపూజలో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

ముద్దనూరు : మండలంలోని కొలవలి గ్రామంలో సుమారు రూ.60 లక్షల విలువ చేసే గోడౌన్‌కు ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్‌రెడ్డి బుధవారం భూమిపూజ చేశారు. రైతులకు అవసరమైన విత్తనాలు తదితర నిల్వలకు ఈ గోడౌన్ ఉపయోగకరంగా వుంటుందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో బహుళ ప్రయోజన గోడౌన్ నిర్మాణం చేపడుతున్నట్లు పీఏసీయస్ కార్యదర్శి రత్నం తెలిపారు. కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షుడు రామచంద్రుడు, సర్పంచ్ మారుతి, వైస్ ఎంపీపీ రేణుక, పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చీనీకాయల క్రయ విక్రయాలకు విశేష స్పందన



చీనీ మార్కెట్‌కు తరలివచ్చిన 163 టన్నుల చీనీకాయలు

పులివెందుల రూరల్ : పట్టణంలోని వ్యవసాయ మార్కెట్‌లో ఏర్పాటు చేసిన చీనీకాయల క్రయవిక్రయాలకు విశేష స్పందన లభిస్తోంది. సూట్ నివారణలో అధికారులు సఫలీకృతమయ్యారు. బుధవారం ఒక్కరోజే సుమారు 163 టన్నుల చీనీకాయలను రైతులు చీనీ మార్కెట్‌కు తరలించారు. ఇతర చీనీ మార్కెట్‌లో సూట్ పోవడంతో పాటు తక్కువ ధరలు పలుకుతుండటంతో రైతులు పులివెందుల మార్కెట్‌కు తరలించేందుకు ఆసక్తి చూపుతున్నారు. అనంతపురం జిల్లా మార్కెట్‌తో పోలిస్తే పులివెందుల చీనీ మార్కెట్‌లో చీనీకాయలు కొనుగోలులో మంచి లాభాలు వస్తున్నాయని రైతులు అంటున్నారు. టన్ను సుమారు రూ.28,500లు పలకడంతో ఆదాయం బాగా పెరుగుతోందని రైతులు అంటున్నారు. ఇదంతా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, ఓఎస్‌డీ అనిల్‌కుమార్‌రెడ్డిల చొరవతోనే చీనీకాయల మార్కెట్ దినదినాభివృద్ధి చెందుతోంది. దళారీ వ్యవస్థ రూపుమాపేందుకు చీనీకాయలు సూట్ లేకుండా విక్రయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవతో పులివెందులలో చీనీకాయల మార్కెట్‌ను ఏర్పాటు చేసినట్లు రైతన్నలు చెబుతున్నారు. ప్రస్తుతం మార్కెట్‌లో సూట్ లేకుండా గ్రేడింగ్ ఆధారంగా చీనీకాయల క్రయవిక్రయాలు సాగుతున్నాయి. ఇతర ప్రాంతాల నుంచి కూడా వ్యాపారులు ఇక్కడికి వస్తుండటంతో చీనీకాయల రైతులకు కాలం కలిసివచ్చిందని చెప్పవచ్చు. ఏదిఏమైనా ప్రస్తుతం చీనీ కాయలకు ఆశించిన స్థాయిలో రైతులకు గిట్టుబాటు ధర కలుగుతోందని హర్షం వ్యక్తం చేస్తున్నారు.

సి.వి.సుబ్బారెడ్డికి నివాళులర్పించిన ఎంపీ



నివాళులర్పిస్తున్న ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి

పులివెందుల టౌన్ : వైఎస్ కుటుంబ సమీప బంధువు సి.వి.సుబ్బారెడ్డి రెండు రోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందారు. కడప ఎంపీ వైఎస్.అవినాష్‌రెడ్డి చవ్వా సుభాకర్ రెడ్డి కాలనీలో ఉన్న సి.వి.సుబ్బారెడ్డి ఇంటికి వెళ్లి బుధవారం పరామర్శించారు. సి.వి.సుబ్బారెడ్డి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మున్సిపల్ ఇన్‌ఛార్జ్ వైఎస్.మనోహర్‌రెడ్డి పాల్గొన్నారు.

రేపు ప్రముఖ వైద్యులు రాక

పులివెందుల : పట్టణంలోని భాకరాపురం సమీపంలో ఉన్న దినేష్ మెడికల్ సెంటర్ (డాక్టర్ ఈ.సి.గంగిరెడ్డి ఆసుపత్రి)లో శుక్రవారం ప్రముఖ వైద్యులు డాక్టర్ వర్ధతల ప్రతాప్‌రెడ్డి రానున్నట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపారు. చెవిలో చీముకారుట, చెవినొప్పి, చెవిలో కర్ణభేరికి రంధ్రం, చెవిటి మిషన్లు అమర్చబడడం, గొంతులో గడ్డలకు శస్త్ర చికిత్స, స్వరపేటికలో లోపాలకు చికిత్స, గొంతులో ఇన్‌ఫెక్షన్‌కు మాటలు రానివారికి చికిత్స, తలనొప్పి, తలతిరుగుట, తదితర సమస్యలకు సంబంధించి వైద్య సేవలు అందిస్తారన్నారు. శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి 1 గంటల వరకు వైద్యచికిత్సలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించాలి



మానమ్మకం నువ్వే జగన్ పోస్టర్లను విడుదల చేస్తున్న నాయకులు

జమ్మలమడుగు : ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి మళ్లీ వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వం వచ్చేటందుకు కృషిచేయాలని వైఎస్సార్ సీపీ కో ఆర్డినేటర్ కల్లూరు నాగేంద్రారెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో సచివాలయ కోఆర్డినేటర్లు, మండల కన్వీనర్లతో ఆయన ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. రాష్ట్రంలో ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు అన్ని వర్గాల ప్రజలకు అందుతున్నాయన్నారు. కార్యకర్తలు, నాయకులందరూ కలిసికట్టుగా పనిచేసి మరోసారి వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రావడానికి కృషి చేయాలన్నారు. దేశంలో ఏ ప్రభుత్వం అమలుచేయని విధంగా 50 శాతం మహిళలకు పదవులతోపాటు, అన్నివర్గాలకు ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందన్నారు. గతంలో టీడీపీ ఇచ్చిన హామీలు ఎలా తుంగలో తొక్కిందో వివరించాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పట్టణ, పెద్దముడియం మండల నాయకులు పాల్గొన్నారు.

అపూర్వ కలయిక



గురుదేవులను సత్కరిస్తున్న పూర్వపు విద్యార్థులు

పులివెందుల టౌన్ : పట్టణంలోని శ్రీశారదా నిలయం 1989–1990 పదవ తరగతి పూర్వపు విద్యార్థులు బుధవారం స్థానిక వికలాంగుల నెట్‌వర్క్ కార్యాలయంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఐదు దశాబ్దాల క్రితం మారుతి హాల్ సమీపంలో స్థాపించబడిన శ్రీశారదా నిలయం ఉన్నత పాఠశాల పూర్వపు విద్యార్థులు గురుదేవులు బయపురెడ్డి, ఆల్ఫోన్సమ్మలను సత్కరించారు. తమ చిన్ననాటి స్నేహితులతో నెమరు వేసుకున్నారు. కార్యక్రమంలో వికలాంగుల నెట్‌వర్క్ రాష్ట్ర అధ్యక్షుడు రఘునాథరెడ్డి, పూర్వపు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సస్యరక్షణ చర్యలు చేపట్టాలి



చదిపిరాళ్ల వద్ద సాగు చేసిన మినుము పంటను పరిశీలిస్తున్న ఏడీఏ నరసింహారెడ్డి

కమలాపురం : మినుము పంటలో సస్యరక్షణ చర్యలు చేపట్టి అధిక దిగుబడులు సాధించాలని ఏడీఏ నరసింహారెడ్డి తెలిపారు. బుధవారం మండలంలోని చదిపిరాళ్లలో సాగు చేసిన మినుము పంటను ఆయన పరిశీలించి మాట్లాడారు. మినుము పంట విత్తన రెండు వారాల పంటకు చిత్త పురుగులు ఆశించాయన్నారు. ఇవి ఆకులను తింటూ రంధ్రాలు చేస్తాయన్నారు. వాటి నివారణకు 1.5 గ్రాముల ఎసిఫేట్ లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. లేదా 2.5 మి.లీ. క్లోరో పైరిఫాస్‌ను లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. అలాగే లీటర్ వేప నూనెను ఎకరా పంటకు పిచికారి చేయాలన్నారు. పూత, పిందె దశలో ఉన్న మినుము పంటలో మారుకా మచ్చల పురుగు, పొగాకు లద్దె పురుగు, శనగ పచ్చ పురుగు లార్వాలు ఉన్నాయన్నారు. వాటి నివారణకు ఎకరాకు 60 మి.లీ. క్లోరంత్ర నిలిప్రోల్ పిచికారి చేయాలన్నారు. లేదా నోవల్యురాన్, ఏమమెక్టిన్ బెంజోట్ కలిసి ఉన్న మందు 300 మి.లీ. ఎకరాకు పిచికారి చేయాలన్నారు. నెలలోపు ఉన్న పంటకు 5 గ్రాముల 19.19.19 లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. అలాగే అక్కడక్కడ వేరు పురుగు ఆశించడం జరిగిందని, దీని నివారణకు కార్బో ఫ్యూరాన్ 3జీ గుళికలు ఎకరానికి 10 కిలోల చొప్పున వాడాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో ఏఈఓ దస్తగిరి, వీపీఏ మహేశ్వర్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలపై అవగాహన ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

చెన్నూరు : బాల్య వివాహాలు చట్ట విరుద్ధమని అందుకు సహకరించిన వారికి కూడా జైలు శిక్ష తప్పదని ఎంపీపీ చీర్ల సురేష్‌యాదవ్, సీడీపీఓ రమాదేవిలు హెచ్చరించారు. బుధవారం వారు సర్పంచ్ సిద్దిగారి వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో బాల్యవివాహాలు నిషేధించాలి అంటూ మండలంలోని అధికారులు, ప్రజా ప్రతినిధులు, మహిళా పోలీసులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, వెలుగు సిబ్బంది, ఆశాలతో కలిసి ఎంపీడీఓ కార్యాలయం నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం చెన్నూరు పాత బస్టాండ్ నందు మానవహారం నిర్వహించి బాల్యవివాహాల నిషేధం గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ జీఎస్ భాస్కర్‌రెడ్డి, ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం శర్మ తదితరులు పాల్గొన్నారు.

అమ్మ గాయత్రిమాతా.. కరుణించుమా



పులివెందుల : శ్రీగాయత్రిమాతగా వాసవీకన్యకాపరమేశ్వరి అమ్మవారు



చెన్నూరులో భవానీదేవిగా శ్రీ చౌడేశ్వరీదేవి అమ్మవారు



సింహాద్రిపురం : మహాలక్ష్మిదేవి అలంకరణలో అమ్మవారు



ముద్దనూరు : శ్రీమీనాక్షిదేవి అలంకారములో అమ్మవారు

పులివెందుల టౌన్ : పట్టణంలో దేవి శరన్నవరాత్రి మహోత్సవాలు కన్నుల పండువగా కొనసాగుతున్నాయి. బుధవారం ఆలయాల్లో వివిధ రూపాలలో ఉన్న అమ్మవారిని భక్తులు దర్శించి తరించారు. అమ్మవారిశాలలో వాసవీ కన్యకాపరమేశ్వరిదేవి శ్రీగాయత్రిదేవిగా, అంకాలమ్మ ఆలయంలో అమ్మవారు శ్రీమీనాక్షిదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులకు తీర్థప్రసాదాలు పంచిపెట్టారు.

చెన్నూరులో

చెన్నూరు : స్థానిక రామలింగచౌడేశ్వరిదేవి ఆలయంలో అమ్మవారు శ్రీ భవానిదేవి అలంకారంతో భక్తులకు దర్శనం ఇచ్చారు. నిర్వాహకులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

లింగాలలో..

లింగాల : పార్నపల్లెలోని కోనమల్లేశ్వరస్వామి ఆలయంలో భూదేవి, శ్రీదేవి అమ్మవార్లు శాకాంబరీదేవి అలంకరణలో దర్శనమిచ్చారు.

సింహాద్రిపురంలో..

సింహాద్రిపురం : పాతూరు చౌడేశ్వరి దేవాలయంలో అమ్మవారు మహాలక్ష్మీదేవిగా దర్శనమిచ్చారు. బొజ్జాయిపల్లెలోని చౌడేశ్వరి, అంకాలమ్మతల్లి ఆలయంలో పూజలు నిర్వహించారు.

ముద్దనూరులో..

ముద్దనూరు : స్థానిక శ్రీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో శ్రీమీనాక్షిదేవి అలంకారంలో అమ్మవారు దర్శనమిచ్చారు.

కొండాపురంలో..

కొండాపురం : దత్తాపురం గ్రామంలో పెద్దమ్మతల్లి మహాలక్ష్మి అలంకారంలో దర్శనమిచ్చారు.

జమ్మలమడుగులో..

జమ్మలమడుగు : స్థానిక ఆలయాలలో రాజరాజేశ్వరిదేవి అమ్మవారు లలితా త్రిపుర సుందరిదేవిగా, అంబభవానిదేవి రాజరాజేశ్వరిదేవిగా, కన్యకాపరమేశ్వరిదేవి బాలత్రిపురసుందరిదేవిగా, శ్రీచౌడేశ్వరిదేవి అన్నపూర్ణాదేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు.

వీరపునాయునిపల్లెలో..

వీరపునాయునిపల్లె : స్థానిక సంగమేశ్వరాలయంలో పార్వతీదేవి లక్ష్మీదేవి, తలపనూరు గంగమ్మతల్లి అన్నపూర్ణాదేవి, గడ్డంవారిల్లె రాజరాజేశ్వరీదేవి లక్ష్మిదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారి దర్శనానంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

కమలాపురంలో..

కమలాపురం : పట్టణంలోని అమ్మవారిశాలలో భవానిదేవీ అలంకారంలో అమ్మవారు దర్శనమిచ్చారు. అలాగే ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. రాత్రి లక్కీడిప్ ద్వారా విజేతలకు బహుమతులు అందజేశారు.

చింతకొమ్మదిన్నెలో..

చింతకొమ్మదిన్నె : మండలంలోని కొత్తపేట-బుగ్గలేటిపల్లి సమీపంలో వెలసిన గంగమ్మతల్లి ఆలయంలో నవరాత్రుల్లో భాగంగా బుధవారం నాల్గవ రోజున అన్నపూర్ణదేవీ అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు.



జమ్మలడుగులో రాజరాజేశ్వరిదేవి అలంకరణలో అమ్మవారు



కొండాపురం : మహాలక్ష్మి అలకారంలో పెద్దమ్మతల్లి

బీటెక్ రవి వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలి

పులివెందుల టౌన్ : టీడీపీ నాయకుడు బీటెక్ రవి వాస్తవాలు తెలుసుకుని మాట్లాడితే బాగుంటుందని బలిజ సంఘం అధ్యక్షుడు గూడూరు గురుప్రసాద్‌తో పాటు సంఘ పెద్దలు తెలిపారు. బుధవారం స్థానిక శ్రీకృష్ణదేవరాయ బలిజ సంఘం కార్యాలయంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీటెక్ రవి శ్రీకృష్ణదేవరాయ వర్ధంతి సందర్భంగా మంగళవారం పూలఅంగళ్ల సమీపంలో ఉన్న శ్రీకృష్ణదేవరాయల విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం పులివెందులలో దేవర సిరిబండి వెళ్లే మార్గంకు సంబంధించిన విషయం మాట్లాడారు. అయితే పులివెందుల అభివృద్ధిలో భాగంగా ఆంజనేయస్వామి ఆలయం వద్ద ఉన్న సిరిబండ వెళ్లే మార్గాన్ని అక్కడ కాంప్లెక్స్ కట్టడంతో ప్రస్తుతానికి మూసివేయడం జరిగిందన్నారు.

ఇందుకు సంబంధించి ఎలాంటి అపోహలు లేవని, ఈ విషయంపై కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి దృష్టికి మేము తీసుకెళ్లామని అందుకు ఆయన వెంటనే స్పందించి కలెక్టర్‌తో మాట్లాడి పరిష్కరించాలని చెప్పడం జరిగిందన్నారు. సిరిబండి ఎలా వెళ్లాలో అదేవిధంగా వెళ్తుందన్నారు. ఇవన్నీ తెలుసుకోకుండా బీటెక్ రవి మాట్లాడటం సరికాదని హితవు పలికారు. కార్యక్రమంలో బలిజ సంఘం పెద్దలు యార్వ వెంకటసుబ్బయ్య, అంకాలమ్మ ఆలయ చైర్మన్ నాగేంద్ర ప్రసాద్, మాజీ అధ్యక్షుడు సోఫాల వీరా, వైస్ ప్రసిడెంట్లు నాగశేఖర్, తోటంశెట్టి హరి, వెంకట నారాయణ, ప్రధానకార్యదర్శి రాచనేని ఆంజనేయులు, కోశాధికారి సర్వేశ్వరుడు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.